# చిట్టచివ్వరి Text!

అఫ్సర్



**కవిత:** చిట్టచివ్వరి Text!

**రచన:** అఫ్సర్

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: ఏప్రిల్ 2014

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=2233

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

ఈ సాయంత్రపు చలిలో కొన్ని వణికిపోతున్న సంభాషణల్ని మనం అటూ ఇటూ రువ్వుకుంటూ కూర్చున్నాం. నీ సందేహంలోకి నేను పూర్తిగా ప్రవేశించగలనని అనుకోను కాని, ఆ దేహపు గోడల మీద పక్షినై కాసేపు రెక్కలు రెపరెప ఆడిస్తూ తిరిగానేమో బహుశా!

ఇన్నేళ్ళ ఇన్ని తడిపొడి బంధాల పెళుసు కాగితమ్ముక్కల చప్పుళ్ళలో ఏ ఇతర ఆకాశంలోకైనా కాస్త హాయిగా ఎగిరిపోగలనన్న నమ్మకం ఈ పక్షి గుండెకి లేదు కాక లేదులే!

ప్రతి దేహాన్నీ వొక ఇనప పంజరం చేసి, అందులో దాక్కున్న గుండెకి అన్ని అసహజత్వాలూ నేర్పుకున్న లౌక్యాల తేలిక సౌఖ్యాల కాలం కదా మనిద్దరిదీ!

ఇలాంటి వొకానొక స్థితిలో నువ్వడుగుతున్నావ్: *"రాసిందల్లా సగంలో అబద్ధమై తెగిపోతున్నప్పుడు ఏం రాయమంటావ్? రాయకుండా వున్న రోజో, సగం రాసిన కాగితాలు చింపేసిన రోజో కాస్త ప్రశాంతంగా నిద్రపోతున్నప్పుడు- రాసి, పూర్తయ్యాక పడే ఉరికోతని భరిస్తూ ఎందుకూ నిద్రపట్టని రాత్రిని కావిలించుకొని?"*

నువ్వడిగావ్, నేను అడగలేకపోయాను కాని,

సగం మాత్రమే రాసిన కాగితాలు కూడా నాకు ఉరి కంబాల్లా కనిపిస్తున్నాయి రోజూ! ఆ స్తంభాల మధ్య దిసమొలతో చావు ఆట ఆడుకుంటూ రాత్రిలోకి జారుకుంటూ వెళ్తున్నానని నీకు చెప్పాలని అనుకుంటా. కాని, ఎందుకో కర్తకర్మ క్రియలన్నీ ఎంచక్కా అమరుకుంటూ వచ్చిన వాక్యం మీద చచ్చేంత ప్రాణం!

చావు రేఖ మీద విలవిల్లాడుతూ కూడా ఆ వాక్యం క్రియాంతం అయినప్పుడు వొక ప్రాణాంతక క్రీడానంతరం లోపలి తెల్లప్రవాహం అంతా వొక్కసారిగా పెల్లుబికి పారిన తృప్తి!

రాయలేని స్థితి / జీవించలేని స్థితి

రాసిన స్థితి / జీవించిన స్థితి

రాస్తూ రాస్తూ / జీవిస్తూ జీవిస్తూ మధ్యలో వూపిరందక / ఊపిరి తెంపుకొని కుప్పకూలిపోయిన స్థితి.

వీటి మధ్య చలనతీవ్రతల్ని కొలిచే కొలమానం లేదు నా దగ్గిరా నీ దగ్గిరా.

కాని

రాయాల్సింది రాయలేని క్షణం

జీవించాల్సింది జీవించలేని క్షణం ఆత్మహత్య.

కాదూ, కనీసం వో నలుగురు కుమ్మక్కై లోపల్నించి నీ హత్య!

చిట్టచివ్వరి text దొరకదు

దొరికినా ఆ నలుగురూ దొరకరు!

సంభాషణ ఆగిపోలేదు కాని

నీ దారిన నువ్వూ నా దారిన నేనూ వెళ్లిపోయాక

మనం

కేవలం శవాలుగా నిష్క్రమించామని మనిద్దరికీ తెలిసిపోయింది

ఇప్పటిదాకా వ్యక్తమైనదంతా  వొక అవ్యక్త ఆత్మహత్య.

కాదంటావా?!

★

For Latest Telugu Books - Visit now:
Kinige.com